
ప్రచురణ - 146

కౌముది ముఖచిత్ర కవితల కోసం

తమ చిత్రాలను వాడుకునేందుకు

అనుమతినిచ్చిన ప్రముఖ చిత్రకారులు

శ్రీ బాలి

శ్రీ చంద్ర

శ్రీ కరుణాకర్ గార్లకు

హృదయపూర్వక కృతజ్ఞతలు

***వీటన్నింటి డిజైనింగ్:***

శ్రీమతి కాంతి కిరణ్ పాతూరి

శ్రీ

# కౌముది

మీ ముంగిట్లో సాహితీ వెన్నెల

ప్రారంభ సంచిక

జనవరి 2007




శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ వెన్నెల
ఫిబ్రవరి 2007

శ్రీ

# కౌముది

మీ ముంగిట్లో సాహితీ వెన్నెల

మార్చి 2007



శ్రీ
# కౌముది
మీ ముంగిట్లో సాహితీ వెన్నెల
ఏప్రిల్ 2007




శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ వెన్నెల
మే 2007

శ్రీ

# కౌముది

మీ ముంగిట్లో సాహితీ వెన్నెల

జూన్ 2007



కంటి చూపుతో కావ్యాన్నల్లడం
అది నీ కొక్కరికే సొంతం!
ఆ కావ్యానికి భాష్యాలు వెదకడం
నా కది ఓ నిరంతర ప్రయత్నం!!

# శ్రీ కౌముది

మీ మునివేళ్ళపై సాహితీ వెన్నెల

జూలై 2007



పాటతో కూస ఎదుగుతుందొక బాల్యం

పాటల రెక్కలపై ఎగురుతుందొక యవ్వనం

పాటే బాటగా సాగుతుందొక వృద్ధాప్యం!!

శ్రీ

# కౌముది

మీ ముంగిట్లో సాహితీ వెన్నెల

ఆగస్ట్ 2007




నీ జాడ తెలియనప్పుడు
కనుల ముందు కారు మేఘాలు..
నీ అడుగుల సడి వినగానే
ఎదనిండా నెమలి నర్తనాలు !

శ్రీ కౌముది
మీ ముంగిళ్లలో సాహితీ వెన్నెల
సెప్టెంబర్ 2007



వెలుగుల వాహినిలో
కిరణాల కెరటాలపై
విహరిద్దాం..రా..!
వెన్నెల రేయిలో
వన్నెల స్వప్నాలు
ఆవిష్కరిద్దాం..రా..!!

శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ వెన్నెల
అక్టోబర్ 2007



కన్నుల్లో కరుణ కురిసినప్పుడు
సంజెచీకట్లో వెన్నెల దీపానివి..
అంతరంగంలో ఆగ్రహం ఎగిసినప్పుడు
మొగలి పొదల్లో పడగమీద మణివి!

శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ వెన్నెల
నవంబర్ 2007



శ్రీ కౌముది
డిసెంబర్ 2007



ఒక వదనం కనిపిస్తే
నిండు పున్నమి నిశ్శబ్దంగా నడిచొస్తుంది..!
ఒక దరహాసం వినిపిస్తే
గుండె చప్పుడు లిప్తపాటు లయ తప్పుతుంది..!

శ్రీ

# కౌముది

మీ మనోల్లాస సాహితీ వెన్నెల

## జన్మదిన ప్రత్యేక సంచిక

## జనవరి 2008



గుండెగదిలో దీపతోరణాలు
మనసు మైదానంలో పరిమళాల వానలు
నీ నుంచీ వలపు సందేశం నను చేరిన క్షణం..
ప్రపంచమే కొత్త బంగారు లోకం!!

శ్రీ కౌముది

మీ మనోల్లాస సాహితీ వెన్నెల

ఫిబ్రవరి 2008



ఎదలో ఉల్లాస తరంగాలుప్పొంగితే..
ప్రతి పదంలో నాట్య విలాసమే..
అడుగడుగున ఆనందం వెదకగలిగితే
ప్రతి క్షణమూ వసంత లాస్యమే...!

శ్రీ
# కౌముది

మార్చి 2008



కలతనిదుర నిను కలవరపరచే వేళ
వెచ్చదనం కౌగిట్లో జోకొట్టాలని
నడిరాతిరి ఏకాంతంలో తోడవ్వాలని
ఊహల దారాలతో కలల దుప్పటి అల్లుతున్నా!


శ్రీ కౌముది
ఏప్రిల్ 2008
చైత్రరథం తరలి వచ్చే దారుల్లో
కోకిలమ్మ పాట కచేరీ....
మధుమాసం పరిమళించే వేళల్లో
వనమంతా ఒక నాట్యమయూరి...!


శ్రీ
కౌముది
మీ మునివేళ్ళపై సాహితీ వెన్నెల
మే 2008
వేకువ వెలుగుల వాకిలిలో
భూపాల రాగ తరంగాలు.
నీ నవ్వులెదురైన వేళలలో
ఊహలన్నీ రెక్కవిచ్చిన విహంగాలు....!


శ్రీ కౌముది
జూన్ 2008
కలసిన మనసుల జత నర్తనలో
అర్ధరాత్రి అయినా అరుణోదయమే
మమతల మల్లెల పందిరి కింద
తుఫాను హోరైనా మోహనరాగమే!

శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ వెన్నెల

జూలై 2008



అంతర్మనస్సునై, మనో మందిరంలోకి
తొంగి చూసినప్పుడు
ఏకాంతం నేనస్సై నిలిచింది
బహురూపాలు, పలు భావాలు...
అన్నీ.. నాలో నేనే, నాకై నేనే...!
ఆగిపోని అలజడి రేపిన వెలుగు వెల్లువలో
కనులు తెరిచినప్పుడు
సమస్తలోకం బిందువై తోచింది.
రూపాలన్నీ ఒక్కటై, భావాలన్నీ ఏకమై...
నేనే నువ్వై, నువ్వే నేనై...!


శ్రీ
కౌముది
ఆగస్ట్ 2008
ఉపన్యాసాలూ. నినాదాలూ
ఉద్యమాల నీడలూ. స్త్రీవాదం జాడలూ
దరికేవీ చేరని దూరతీరాల జీవితం -
ఏటిగట్టూ. నీటిబిందె
మట్టిదోవా. ఊరిసేవా
తాను కోల్పోయినదేదో తనకే తెలీని బాల్యం..!


శ్రీ కౌముది
మీ మనోగతాల్లో సాహితీ వెన్నెల
సెప్టెంబర్ 2008
మామూలు గాలి కెరటమే అది
పిల్లనగ్రోవిలో చేరి
మోహనరాగమయింది..
మామూలు జీవితమే ఇది
నీ తోడు కలిసి
పాటల పందిరయింది..!

శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ వెన్నెల

అక్టోబర్ 2008



భయం, దిగులు, ఆందోళన...
మనసు ఎన్ని భావాల సమ్మేళనమైనా
ఎదురుగా నువ్వుంటే మాత్రం
ఎప్పుడూ చిరునవ్వులే ప్రతిధ్వనిస్తాయి...
నీ అద్దంలో నా ప్రతిబింబం
ఒక అందమైన ఊహాలోకం
అయినా అది అందించే అనుభూతి నాకానందం...!


శ్రీ
కౌముది
నవంబర్ 2008
నా ఊపిరితో ఊపిరి పోసుకున్న ఈ రాగానికి
కనుచూపుమేర పచ్చదనం వెల్లివిరుస్తుందనీ
అడుగడుగునా ఆమని విరబూస్తుందనీ
ఎన్ని ప్రశంసలు...ఎన్ని పొగడ్తలు....
ఎన్ని అభినందనలు..ఇంకెన్ని ఆశీర్వచనాలు..!
ఎవరేమన్నా నేస్తం..నా మనసుకి తెలుసు
ఈ గానానికి గమ్యం... నన్ను సేదదీర్చే నీ హృదయం
ఈ స్వరార్చన లక్ష్యం... బతుకుని వెలిగించే నీ స్నేహం...!


శ్రీ
కౌముది
మీ మునివేళ్ళ సాహితీ వెన్నెల
డిసెంబర్ 2008
నువ్వులేని ఏకాంతంలో -
పూలపాన్పు కంటక ప్రాయమై వెక్కిరిస్తుంది
సుమదళాల వాసనం పరిహాసమనిపిస్తుంది
కస్తూరి పరిమళం ఎందుకో వెగటుగా తోస్తుంది
అన్నీ కలగలిపి...
పరిసరాల మీద ద్వేషం
నల్లని మబ్బులా కమ్ముకుంటుంది...!


శ్రీ కౌముది
జనవరి 2009
మంచు తెరలని చీల్చుకుంటూ
తొలికిరణం..
ఆశా సుమాలు జల్లుకుంటూ
కొత్త సంవత్సరం..!
ఆలోచనలకు వృద్ధాప్యం లేనంతవరకూ
కల కన్నది నిత్యయవ్వనమే.
చల్లారని సంకల్పం ఉన్నంతవరకూ
అడుగడుగునా జయకేతనమే..!!


శ్రీ కౌముది
మీ ముంగిట్లో సాహితీ వెన్నెల
ఫిబ్రవరి 2009
పొలం గట్టున పనిచేస్తుంటే
చిలక పలుకుల పలకరింపులు
డొంకదారిలో నడుస్తుంటే
గాలి ఈలల చిలిపి చేష్టలు!
వెనుక వస్తా వేచిస్తావ్
కంటపడక కవ్విస్తావ్!!


శ్రీ
కౌముది
మీ మనసుల్లో సాహితీ వెన్నెల
మార్చి 2009
మండే ఎండలు, ముసిరే వానలు
రాలే ఆకులు, నవ్వే ఆమని
కాల చక్రాని కెన్ని ఇరుసులు!
తియ్యాటి స్నేహాలు, చేదు జ్ఞాపకాలు
వగరు వాదాలు, ఘాటు అనుభవాలు
బతుకు విందు కెన్ని రుచులు...!!
పాఠకులకు
ఉగాది
శుభాకాంక్షలు


శ్రీ
కౌముది
మీ మనస్సుల్లో సాహితీ వెన్నెల
ఏప్రిల్ 2009
రవిబింబమై నువ్వు పయనిస్తుంటే
పొద్దుతిరుగుడు పువ్వునై నిన్ననుసరిస్తా
మబ్బుల చాటున నువ్వు దాక్కుంటే
అచేతనంగా నాలో నేనే ముడుచుకుపోతా..!
నీ అడుగులో అడుగేస్తుంటే
ప్రపంచం అంచులవరకూ నడుస్తానన్న విశ్వాసం
నువ్వు కనుమరుగై నే నొంటరినైతే
నా ఉనికే నాకు తెలియని ప్రశ్నార్థకం..!


శ్రీ
కౌముది
మీ మునివేళ్ల సాహితీ చంద్రిక
మే 2009
నమ్మకమే నేనైనప్పుడు
ఆకురాలు కాలంలోనూ
ఆమనిగీతం వినిపిస్తుంది
నమ్మకాలు వమ్మైనప్పుడు
తోడైన నీడ సైతం
నువ్వెవరని ప్రశ్నిస్తుంది..!!


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
జూన్ 2009
ఈ రోజు వాడు
కడలి ఒడ్డున గులక రాయే కానీ
దిక్కుల్ని కప్పుకున్న పసితనమే కానీ
వలలో చిక్కిన జలపుష్పమే కానీ -
రేపు వేటలో రాటుదేలిన వాడు
సుడులు తిరిగే సముద్రగర్భాన్ని
ఛేదించే సాహసవీరుడౌతాడు!
నిప్పులు చిమ్మే సూర్యుడికి
ఎదురెళ్ళే వజ్ర కవచమౌతాడు..!!


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
జూలై 2009
సంధ్యా సుందరి కౌగిలిలో
వెలుగుపూలు నలిగిపోతున్నా.
సాగుతున్న నీడల వాడలు
చీకటి రాజ్యానికి దారులు తీస్తున్నా -
భయం లేదు...దిగుల్లేదు..
ఆందోళన అసలే లేదు...!
వీలైతే వెన్నెల వెలుగుల్లో విహరిస్తా..
లేదంటే మిణుగురు వెలుతురులో ముందడుగేస్తా!!



శ్రీ
కౌముది
ఆగస్ట్ 2009
అనురాగం కలిపి పెడితే
పచ్చడి మెతుకులే పరమాన్నం
ఆత్మీయత పక్కనుంటే
పొలం గట్టే పాలరాతి సౌధం..!


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
సెప్టెంబర్ 2009
కవ్వింతలు, కేరింతలు
నిరుడు కురిసిన హిమసమూహాలై
తుళ్ళింతలు, గిలిగింతలు
రూపు చెరిగిన భావచిత్రాలై
స్నేహభాండం ఒలికిపోయి
శిఖరాల నుంచి జారిపోయిన నేను..!
చెలిమి గురుతులు కరిగిపోయి
లోయల మైదానాల్లో ఒంటరినై నేను..!!


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
అక్టోబర్ 2009
కార్తీక మాసంలో వణికించే చన్నీటి స్నానాలు
శివాలయంలో ఏరుకున్న నందివర్ధనాలు
బుసకొట్టిన నాగరాజుకి నమస్కారాలు
ప్రసాదం కోసం చూసిన ఎదురుచూపులు
గుడిమంటపంలో పంచుకున్న కొబ్బరిముక్కలు
తిరునాళ్ళలో కొనుక్కున్న బొట్టు బిళ్ళలు...
అన్నీ కలిపితే అందమైన జ్ఞాపకాల మాల –
బతుకు తోవలో అలసిన రోజు
ఆప్యాయంగా లాలించే జలపాతాల ఊయల..!


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
నవంబర్ 2009
గుండె చప్పుడు, బతుకు లయ
ఒకటే ఐతే -
మలిపొద్దు కానీ, కలిమబ్బు కానీ
ప్రతిదృశ్యం ఆహ్లాదమే!
అనుకున్నది, ఎదురైనది
వేర్వేరు ఐతేనే -
మోహనం కానీ, హిందోళం కానీ
ప్రతిరాగం విషాదమే!!


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
డిసెంబర్ 2009
కీకారణ్యపు ఏకాంతం భయపెడుతుంటే,
సెలయేటి పాట సేదదీరుస్తుంది
సెలయేటి వేగం బెదిరిస్తే,
ఏ ఒంటరి శిలో ఆశ్రయమిస్తుంది!
అడవిని జయించడం నేర్చుకుంటే,
భయానికే భయమేస్తుంది
వేగాన్ని ఒడిసిపట్టడం తెలుసుకుంటే,
కాలం నీతో జతకడుతుంది..!


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
జనవరి 2010
నేలతల్లి కరుణించిన తరుణమిది
వరి కంకుల సిరి ఇంటికి చేరే పొద్దుయిది
అందరినీ కలుపుకునీ, అందరితో పంచుకునే
సంకురాతిరి సంబరాల సమయమిది ||


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
ఫిబ్రవరి 2010
ఈ గుండె గాయాల్ని మోసుకుంటూ
రాయబారం కోసం వస్తోంది
ఆశల అంచులపై పయనించే రాయంచ...!
నీ పలకరింపుల చినుకులతో పునీతం చేస్తావో...
కసి చూపుల జడివానలో ముంచేస్తావో...
ఏదైనా నేస్తం...
తిరుగు సందేశం మాత్రం నన్ను చేరనీ...!!!

శ్రీ
# కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక

మార్చి 2010



బతుకు పుస్తకం తొలిపుటల్లో
కాలం ఓ పేదరాసి పెద్దమ్మ!
కాకమ్మ కథలతో కాలక్షేపం ఇస్తుంది,
తాయిలాలిచ్చి లాలిస్తుంది,
బెత్తంతో బెదిరించి భయపెడుతుంది!
వయసు ఎదిగే క్రమంలో
కాలం మారిపోతుంది... మలుపులు తెస్తుంది.
ఐనా ఏడాదికోసారి వచ్చే 'ఉగాది' -
మళ్ళీ మనల్ని చిన్నపిల్లల్ని చేసి
ఆశల చెరకుతీపిని కొసరి కొసరి వడ్డిస్తుంది!
కొత్తకలల దారుల్ని కళ్ళముందు పరుస్తుంది!!


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
ఏప్రిల్ 2010
అక్షరాలు కాలాన్ని
అవతలి గట్టునే ఆపెయ్యగలను
అన్ని ఋతువుల్ని
ఆమనిగా మార్చెయ్యగలను
ఎలాగంటే –
మాటవినే మనసు నాది
ఆనందానికదే వసంతవేది॥

శ్రీ
# కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక

మే 2010

నువ్వు పలికే కొత్త కొత్త మాటలకి
అర్థాలు కూర్చే నిఘంటువునౌతా,
నువ్వు అడిగే వింత ప్రశ్నలకి
జవాబులు వెదికే విజ్ఞాన సర్వస్వాన్నౌతా,
నువ్వు వేసే తప్పటడుగుల్ని సవరించేందుకు
నీ చుట్టూ చూపుల ప్రాకారం నిర్మిస్తా,
ఎదురు దెబ్బలు నీకెదురు కాకుండా
నా అరిచేతుల మీదుగా నీ అడుగులు వేయిస్తా,
గాఢ నిద్రలో బూచాడు నీ దరికి రాకుండా
తీపి కలల ఉయ్యాలలో నిన్ను జోకొడతా,
నువ్వు వికసించే రేపటి సౌధం కోసం,
పునాది రాళ్ళు పేర్చే నిత్య శ్రామికురాలినౌతా,
ఇవన్నీ.. ఎందుకంటే...
'అమ్మా' అని నువ్వు నన్ను అల్లుకున్నందుకు..!!
పేగుబంధమై నన్ను పెనవేసుకున్నందుకు...!!!




శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
జూన్ 2010
వెన్నెల మంచి గంధంలా పరిమళించినప్పుడు - నువ్వు
వెన్నెల పాల సంద్రమై పొంగినప్పుడు - నువ్వు
వెన్నెల వేణుగానమై ఎద సోకినప్పుడు - నువ్వు
వెన్నెల జలతారు వలలా కమ్మేసినప్పుడు - నువ్వు
అదే వెన్నెల వెండి మంటై రగిలినప్పుడూ - నువ్వే!

శ్రీ

# కౌముది

మీ ముంగిట్లో సాహితీ చంద్రిక

జూలై 2010



గతం గులాబి ముల్లై గుచ్చుతుంటే
వర్తమానం విషాద వీచికలా అనిపిస్తుంది
కాలం చేసే గాయాన్ని తట్టుకోలేని మనసు
ఓదార్పే ఒడికోసం వెదుకుతుంది ॥


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
ఆగస్ట్ 2010
పదహారేళ్ళ వయసు
ఊరించే ఊహల ఉయ్యాల !
ఊగిసలాడే మనసు
పరుగులిడే హరిణమే ఏవేళా!!
ఆ వైపు ఆకాశం అందుకోమంటుంది
ఈ వైపు నేల నిలబడమంటుంది,
ఎప్పుడు ఆగాలో, ఎప్పుడు ఎగరాలో తెలుసుకుంటేనే
జీవితానికి లయ, వేగం, వడి, ఉరవడి..!!!


శ్రీ
కౌముది
సెప్టెంబర్ 2010
తప్పటడుగులు సవరించే
అమ్మవేలు అందగ ఉంటే
అనంత యోజనాల దిగంతాలవరకూ
వెన్నెల వంతెనలే!
నేనున్నానని ముందుకు నడిపే
నమ్మకం తోడుంటే
కొండలు, కోనలు, వాగులు, వంకలు
అన్నీ రహదారులే!!


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
అక్టోబర్ 2010
నిన్న ఆకులు రాల్చిన కాలమే
నేడు మంచు పూలు పూయిస్తుంది.
నేడు కన్నీరొలికించిన మనసే
రేపు నవ్వుల జల్లులు కురిపిస్తుంది।
ఈ బాధ. ఈ దిగులు. ఈ క్షణం
కరిగిపోక తప్పదు
ఆశల రేపొకటి
ఉదయించక మానదు॥

శ్రీ
# కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక

నవంబర్ 2010



మనసుల మధ్య దూరానికి
మౌనమే కొలమానమైనపుడు
హంసరాయబారం, మేఘసందేశం
ఏదో ఒకటి వారధి కావాలి!
పూలదారుల మీదుగా
కోరుకున్న తీరం చేర్చే
నేస్తమొక్కరు నీకై నిలవాలి!!

శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక

డిసెంబర్ 2010



అక్షరం..పదం..వాక్యం..
సరళరేఖలా సాగినప్పుడు,
స్నేహం-
బృందావనంలో వేణుగానమౌతుంది!
సాగుతున్న ప్రతి సంభాషణా
సాధనకందని సంక్లిష్ట సమీకరణమైతే,
మనసు-
సాలెగూటిలో కీటకమౌతుంది.!!

శ్రీ కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
జనవరి 2011



మంచితనం ముద్దబంతుల్ని
పదిమందితో పంచుకో..
ఆశల చలిమంటల వెచ్చదనం
గుండెనిండుగా నింపుకో..
చెలిమి చెరుకు తీపిదనం
తరగని ధనమని తెలుసుకో..
నమ్మిన నేస్తం నీడలో
నీ అడుగుజాడల చిరునామా చూసుకో -
కొత్తసంవత్సరం ముంగిట్లోని సంక్రాంతి కాంతులు
ఏడాది పొడవునా తోడుంటాయి..
రాబోయే రోజులన్నీ
రమ్యమైన రంగవల్లుల రహదారులౌతాయి!!

శ్రీ
# కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక

ఫిబ్రవరి 2011



మమతల వంతెన కత్తుల బాటైనప్పుడు
మృదుభావాల శాంతి కపోతాన్నౌతాను ,
అనురాగ సాగరం కల్లోలమైనప్పుడు
తీరానికి గురిపెట్టే నావికుడినౌతాను ,
నమ్మకాల పూలతోట గాలివానకు కూలినప్పుడు
పాదు చేసి, నీరు పోసే వనమాలినౌతాను,
మనసుల మధ్య చిమ్మచీకటి కమ్మినప్పుడు
దారి వెదికే దీపధారినౌతాను,
నేస్తం -
మాటలకందని దూరంలో
నువ్వుండిపోయినప్పుడు,
నిరంతరం నిన్ను చేరుకునే
కవితల కాంతిధారనౌతాను..!!


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
మార్చి 2011
మలిసంధ్య మంటల్లో
ఆకాశం దగ్ధగీతం ఆలపిస్తుంది,
వెనువెంట నడిచొచ్చిన నిశాకన్య
నిదురదుప్పటి కప్పుతుంది,
ఆపై తూరుపు వెలుగుల్లో కొత్త వేకువ
మొగ్గతొడిగి వికసిస్తుంది,
ఇదో చక్రభ్రమణం..!
జీవితమూ ఇంతే..
అనుకోని ఏదో సంఘర్షణ
ఎప్పుడో..జీవితాన్ని కుదిపేస్తుంది,
ఇంకో నిశ్శబ్దం, తెలీకుండానే
ఓదార్పు హస్తం అందిస్తుంది,
అప్పుడు ఓ  చైతన్య గీతిక
స్వరం సవరించుకుంటుంది.!

శ్రీ
# కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక

ఏప్రిల్ 2011



చలిపులి చంపేసిందని
'నిన్న'ని నిందించని
మామిడిపిందెకు స్వాగతం!
ఆకులు రాల్చి పోయిందని
శిశిరంపై కసి పెంచుకోని
వేపరెమ్మకు స్వాగతం!
రాబోయే ఎండలు మాడ్చేస్తాయని
దిగులు గూడులో బందీకాని
గువ్వపిట్టకు స్వాగతం!
జడివాన తడిపేస్తుందేమోనని
'రేపు'కి భయపడని
కోయిలమ్మకు స్వాగతం!!
'నేటి' కలల్ని, కళల్ని
అందాలని, ఆశలని
పచ్చని పచ్చిక దారుల్లో మోసుకొచ్చే
వసంతలక్ష్మికి శుభస్వాగతం!!



శ్రీ కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
మే 2011



కడుపులో పసికాళ్ళతో గుద్దినప్పుడు
అమ్మ ఆనందించింది, 'నేను'కు ప్రాణం పోసింది -
పప్పు ముద్దక్కి ఏడ్చినప్పుడు
అమ్మ నవ్వుకుంది, నాకు నవ్వులు పంచింది -
బడికెళ్ళనని మారాం చేసినప్పుడు
అమ్మ బతిమాలింది, బతుక్కి అర్థం చెప్పింది -
తనకి మనశ్శాంతి లేని పనులు చేసినప్పుడు
అమ్మ భరించింది, నాకు 'వెలుగు' చూపించింది -
రెక్కలొచ్చి నేనెగిరిపోయినప్పుడు
నా ఉన్నతికి తను గర్వించింది, తన గూట్లోనే తనుండిపోయింది
అమ్మంటే 'సృష్టి', అమ్మంటే 'సహనం', అమ్మంటే 'త్యాగం'
అమ్మంటే 'ప్రేమ' .. అమ్మంటే 'అమ్మ' !!!


శ్రీ కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
జూన్ 2011
నువ్వటూ.. నేనిటూ..
సమాంతరంగా సాగే దారులవెంట
అనంతంవరకూ పయనించినా..
లక్ష్యం సిద్ధిస్తుందా? గమ్యం చేరువౌతుందా?
ఎక్కడ నువు బయలుదేరినా
ఎప్పుడు నేను అడుగులేసినా
నాలుగు త్రోవలు కలిసే కూడలి వైపు నడవడంలో
అర్థం కనిపిస్తుంది..
ఏదోనాడు ఎదురౌతాం.. !
ఆశ్చర్యమో, అభిమానమో, ఆనందమో, కొత్తదనమో..
ఏదో ఒకభావం పలకరిస్తుంది..
పలకరింపు పరిచయంగా మిగిలినా ఫరవాలేదు..
పరిచయం స్నేహమైతే ఇంక కావల్సిందేం లేదు..!

శ్రీ
# కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక

జూలై 2011

అమ్మ చెప్పిన కథలన్నీ
నడిరాతిరి నిద్దురలో కలలైన రోజులు,
రూపులేని ఊహలన్నీ
సీతాకోక చిలుకలై నాతో విహరించిన రోజులు,
జోరువానలో కాగితం పడవలొదిలి
తడిసి ముద్దై తిట్లు తిన్న రోజులు,
తూనీగల్ని తరుముకుంటూ
పొదరిళ్ళ వెంట పరుగులెత్తిన రోజులు,
తేనెపట్టుని కదిపి
తేనెటీగలు కుడితే 'కెవ్వు' మన్న రోజులు,
లక్కపిడతలు, మట్టిబొమ్మలు..
బొమ్మలాటలు, గిల్లికజ్జాలు..
తిరిగిరావని తెలిసీ
తిరిగొస్తే బావుండుననిపించే ఆ రోజులు
బ్రతుకంతా నాతో నడిచొచ్చే నిజమైన నేస్తాలు..!!



శ్రీ

# కౌముది

మీ ముంగిట్లో సాహితీ చంద్రిక

ఆగస్ట్ 2011



కొన్ని పూలు వాడిపోయినా,
ఆ పరిమళాలు
మనసు మూలల్లో గుబాళిస్తూనే ఉంటాయి!
కొన్ని పరిచయాలు కరిగిపోయినా,
ఆ జ్ఞాపకాలు
ప్రతి మలుపులో పలకరిస్తూనే ఉంటాయి!!


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
సెప్టెంబర్ 2011
జీవితపు మలిసంధ్యలో
ఒక్కసారి వెనుతిరిగి చూస్తే -
నీకోసం నిలిచిన నేస్తం
నిను వెంటాడే జ్ఞాపకం
ఒక్కరైనా, ఒక్కటైనా
మిగిలి ఉంటేనే బ్రతుకు సార్థకం..!!


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
అక్టోబర్ 2011
ఒకనాటి. మన
చెలిమితోటలోకి రాగానే -
పొదరిళ్ళు ఆహ్వానిస్తాయి.
చిరుగాలి పలకరిస్తుంది.
చిన్నిపువ్వు కబుర్లు చెబుతుంది.
ప్రతి కొమ్మా కుశలమడుగుతుంది!
నన్నొదిలేసి నువ్వు సాగిపోయిన
ఆ బాట ఒక్కటే
వెక్కిరిస్తుంటుంది నిర్దయగా!!


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
నవంబర్ 2011
రంగుపూల రాజ్యంలోనూ
వణికించే చలిగాలులుంటాయి,
వేడినిచ్చే సూరీడు తోడు కావాలి!
కలతలెరుగని బాల్యంలోనూ
బయటపడని బెంగలుంటాయి,
ఓదార్చే పెద్దరికం నేస్తమవ్వాలి!


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
డిసెంబర్ 2011
పొగమంచు, మంచుతెర, మంచుపూల వాన..
తడిసి ముద్దయినపుడే కాదు -
స్పందించే మనసుంటే,
గుర్తొచ్చిన ప్రతిసారీ
జ్ఞాపకాలు జల్లుమనిపిస్తాయి!
నిలుపుకునే ఒడుపుంటే -
పరిచయాలు పాతబడినా
స్నేహం నిత్యనూతనమై నిలుస్తుంది!
అనుభూతుల చినుకులు
మనోసీమల్ని తడిపినంత కాలం
పరిమళాల పంటలు పండుతూనే ఉంటాయి!!


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
జనవరి 2012
జన్మదిన ప్రత్యేక సంచిక
పనికిరాని పొదల నొదిలేసి
బంగారు బంతిపూల నేరుకోవడం
అదే జీవన సూత్రం -
చీకటి దుప్పటి విసిరేసి
కాంతి దిశల్లోకి పయనించడం
చైతన్యానికది సంకేతం -
గతం గాయాల్ని మరిచిపోయి
భవితవ్యంలోకి ఆశల రెక్కలు సాచడం
ఇదే కొత్త సంవత్సర సందేశం!!

శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
ఫిబ్రవరి 2012



నువ్వు-నేను, మనము-మనసు.. భావాలలో ఒదిగే ప్రేమ -
వృత్తాకార పయనం లాంటిది,
సుదూరప్రయాణం అనిపిస్తుంది,
కానీ 'నువ్వు' చుట్టూనే తిరుగుతుంటుంది..!
కరుణ, జాలి, దయ.. గుండెల నిండుగా నింపే ప్రేమ -
అనంతంగా వ్యాపిస్తుంది
ప్రపంచాన్ని కౌగిలిస్తుంది,
విశ్వజనీనమై పునీతమౌతుంది..!


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
మార్చి 2012
'ఏడాది పొడవు ప్రయాణంలో
వడగాల్పి, జడివాన, చలికాలం, ఎండుటాకులు..
ఎన్నో దాటుకుని, అన్నీ అధిగమించి,
నా ముంగిట నిలబడు నేస్తం..
నీకిస్తా మళ్ళీ మధుమాసం!'
-అనే వాగ్దానం కాలకన్య నిలబెట్టుకుంటుంది,
మన ప్రయత్నం మాత్రం మానొద్దంటుంది!
చూడగలిగితే,
కాలం వేసే ప్రతి అడుగులో అనుభవాలు!
వినగలిగితే,
కాలం చూపే ప్రతి మలుపులో సందేశాలు!!


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
ఏప్రిల్ 2012
వెలుతురు గీతానికి శ్రీకారం,
ప్రాత: సంధ్య!
రాతిరి రాజ్యానికి తొలిద్వారం,
సాయం సంధ్య !!
ఇరు సంజెల మధ్య మన ప్రయాణం -
ఐతే - పగటి వెలుగులతో సహవాసం!
కాకుంటే - కలల కౌగిట్లో కారాగారం.!!

శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
మే 2012

జీవితం వైకుంఠపాళి అనిపిస్తే-
పాముబుసలు వినిపించినప్పుడు,
అమ్మ చెప్పిన జాగ్రత్తలు హెచ్చరిస్తాయి!
నిచ్చెనలెదురైనప్పుడు
అమ్మ దీవెనల ఫలమని గుర్తుచేస్తాయి!
జీవితం చదరంగకేళి అనిపిస్తే-
సైనికబలం రాలిపోతున్నప్పుడు,
అమ్మ ఇచ్చిన సలహాలు నేస్తాలౌతాయి!
ప్రత్యర్థి రాజ్యంలో చొరబడినప్పుడు
అమ్మ ఆశీస్సులు పహారా కాస్తుంటాయి!
జీవితం పదప్రహేళిక అనిపిస్తే -
ఆధారాలు అందనప్పుడు
అమ్మ నేర్పిన అభ్యాసం ఆదుకుంటుంది!
పదాలు ప్రవాహమైనప్పుడు
అమ్మ పలుకే ఆలంబనమౌతుంది!
......
బతుకంతా తోడౌతుంది
దారిచూపే అమ్మమాట!
జీవితమంత పొడవుంటుంది
పేదదీర్చే అమ్మనీడ!!





శ్రీ కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
జూన్ 2012
నీడల వాడలనీ, వెలుతురు ద్వారాలనీ
ఎంచి చూసే విద్య నేర్పిన ఉపాధ్యాయుడవు,
భావి జీవన సమరానికి సిద్ధం చేస్తూ
గెలుపు మంత్రం ఉపదేశించిన యోధుడవు,
ఆప్యాయతలో బాధ్యతని గుర్తుచేస్తూ
లక్ష్యం వైపు నడిపించిన సైనికుడవు,
తప్పటడుగులు తప్పుటడుగులు కాకుండా
తోడు నడిచిన మార్గదర్శి,
నీవు సరిపడా నీడ నివ్వడానికి
కొండలనెత్తడానికైనా తెగించిన సాహసి,
తన పేరుతో నిన్ను గుర్తించే కంటే
నీ పేరుతో తనని గుర్తిస్తే, గర్వించిన అల్పసంతోషి,
ఆ నాన్నకు జేజేలు!
ఆ నాన్నకు జోహార్లు!!


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
జూలై 2012
దిగులుమేఘం కరగడానికి
కత్తుల యుద్ధం కావాలా..!?
బాణాల పోరాటం చెయ్యాలా..!?
నేస్తమయ్యే పవనమొక్కటి చాలదూ..
నమ్మకాల జల్లులు కురిసి,
లోకమంతా పువ్వుల కాంతులు వెలగడానికి!
దారులన్నీ రంగుల వాగులవ్వడానికి!!

శ్రీ కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక

ఆగస్ట్ 2012



వర్తమానం జడివానై ముంచెత్తుతుంటే
నవ్వులెందుకని ప్రశ్నిస్తుంది కాలం,
సమస్యలు సుడిగాలై చుట్టుముడుతుంటే
ఏమిటి నీ ధైర్యమంటుంది లోకం -
నాకు మాత్రమే తెలిసిన నిజమొకటుంది నేస్తం..!
నీ జ్ఞాపకాల గొడుగు కాపాడుతున్నంత కాలం
నా గుండెలనిండా వెచ్చదనం!
నీ ఆలోచనలు తోడైనంత సేపూ
నమ్మకమే నా రక్షణ కవచం..!!


శ్రీ కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
సెప్టెంబర్ 2012
పసితనం మనసుల్లో నిలుపుకుంటే
వయసు మళ్ళిన వేళల్లోనూ
బాల్యం తొంగి చూస్తుంది..!
చైతన్యం తోడుగా నడుస్తుంటే
పడమటింటి ఛాయల్లోనూ
పొద్దుపొడుపు రాగం వినిపిస్తుంది..!!


అక్టోబర్ 2012
శ్రీ కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
నీటివాలుకి కొంచెంసేపు
ఎదురుగాలికి మరికొంచెంసేపు
ప్రయాణించడం అన్వేషణ!
రేవులో సేదదీరడం
మార్గాన్ని సమీక్షించుకోవడం
అది తాత్కాలిక నిరీక్షణ!
కోరుకున్న తీరాన్ని చేరాలంటే
అన్వేషించే చైతన్యమూ కావాలి
నిరీక్షించే ఓపికా ఉండాలి!


నవంబర్ 2012
శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
అరణ్యమంటే -
ఆటవిక న్యాయమేకాదు
అడవి తల్లి ఆదరణ కూడా!
విషసర్పాలు, క్రూరమృగాలే కాదు
తుళ్ళిపడే లేళ్ళు, నర్తించే నెమళ్ళు కూడా!!
జనారణ్యమంటే -
పీడకలలై వెంటాడే జ్ఞాపకాలే కాదు
కమ్మటి కథలై నిలిచే అనుభవాలు కూడా!
లోపాలు వెదికి వేధించే పరిచయాలే కాదు
ఊయలలూపి లాలించే నేస్తాలు కూడా!!


డిసెంబర్ 2012
శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
అర్ధరాత్రి అంతా నిద్దరోతున్నా,
నా మనసు మాత్రం పహార్లు చేస్తుంది
నువ్వు తీర్చిదిద్దిన జ్ఞాపకాల వీధుల్లో -
జగమంతా జడివానలో తడిసినా,
నా మనసు మాత్రం హరివిల్లై నర్తిస్తుంది.
నీ చెలిమి పంచిన లేతఎండలో -
అడుగడుగునా ముళ్ళ పొదలే ఎదురైనా
నా మనసులో మాత్రం గుబాళిస్తుంది
నీ ఊహాల మల్లెల పొదరిల్లు -
చిమ్మచీకటి భయకంపితం చేస్తున్నా
నా మనసులో మాత్రం ఉదయిస్తుంది
నీ మధుర దరహాస సుప్రభాత కిరణం!!
-కిరణ్‌ప్రభ


జనవరి 2013
శ్రీ కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
కనుల ముందు కదిలే ఈ క్షణం
రేపటికి గతమౌతుంది,
ఓ నాటికి జ్ఞాపకమౌతుంది!
వెనుతిరిగి చూసిన ప్రతిసారీ,
స్మృతిసౌరభాలు గుబాళించాలంటే –
ఈ క్షణం హృదయాన్ని కాంతిమయం చెయ్యాలి,
మన బతుకుపుటలకి మనమే రంగులద్దుకోవాలి..!!
-కిరణ్‌ప్రభ

శ్రీ కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక

జీవితంలో—
తోడై నిలిస్తే కొన్నింటి విలువ తెలుస్తుంది,
జతకూడితే కొన్నింటికి అందం వస్తుంది!
ఒంటరి గులాబి ఆకర్షించినా,
పక్కన మరో పువ్వు విరబూస్తే
ఆ నిండుదనమే వేరు!
చుక్కలదారి చీకట్లను తరిమేసినా,
జాబిల్లి వెన్నెల తోడైతే
ఆ వెలుగుల వైభవమే వేరు!!
ఏకాంత విహారం ప్రశాంతంగా అనిపించినా,
మనసెరిగిన నేస్తం చేయికలిపితే
ఆ బతుకుదారి తీరే వేరు!!!

కిరణ్ ప్రభ



మార్చి 2013

శ్రీ కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక



ఏ రోజూ గుర్తింపుకు నోచుకోని గడ్డిపూలు,
ఉన్నట్టుండి గుబాళించే గులాబీల్ని తలపించాయంటే..
రోజూ చిరాకు కలిగించే రణగొణ ధ్వనులే,
ఆ రోజు హిందోళ రాగాల సందడిలా వినిపించాయంటే...
అద్దాన్ని ముక్కుతో ముద్దాడి అల్లరి చేసే పిచ్చుక,
హఠాత్తుగా పాలపిట్ట అందాల్ని సంతరించుకుందంటే..
తూరుపు కిటికీలోంచి చురుక్కుమనిపించే సూర్యకిరణాలు,
ఒక్కో రోజు, వెన్నెల కిరణాల చందన లేపనంగా అగుపించాయంటే..
అంటే-
నీ మానస వీణా తంత్రులనెవరో మీటినట్లు!
నీ అంతరాంతరాల్లో పన్నీటి జల్లులెవరో చిలికినట్లు..!!

-కిరణ్‌ప్రభ

శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక



'నిన్న'లెన్ని రాలిపోయినా..
ప్రతిరోజూ ఓ 'రేపు'కి ఊపిరి పోస్తుంది,
కాలకన్య నిత్యయౌవని!
తీపి , పులుపు, చేదు, వగరు..
అన్ని రుచులనూ అందిస్తుంది,
కాలం కొన్నిసార్లు అన్నపూర్ణ!
ఏ రుచినైనా తీపిగా మార్చుకునే తారకమంత్రం
అందిన తీపిని అందరితో పంచుకునే సమభావం
నేర్పిన రోజున్న,
అది - పంచాంగంతో పనిలేని ఉగాది,
కోయిల గళాన తుదిలేని శుభగీతి!!

- కిరణ్‌ప్రభ

శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక

ఆకాశమంత విశాలం అమ్మ అంతరంగం
ఆకాశమంత సమున్నతం అమ్మ అనురాగం -
నిద్దురమత్తు వదలనంటుంటే
వెలుగుపూలతో మేల్కొలుపు పాడుతుంది,
పగటి వేడిమికి వాడిపోయాననేమో
సాయంసంధ్యా వీవనతో సాంత్వన నిస్తుంది,
చీకటిఘాతం తరుముతుంటే
పాలపుంత తానై ముందడుగు వేయిస్తుంది,
అనంతమే తన ప్రేమకి కొలమానమంటుంది,
దిగంతమే తన సహనానికి సరిహద్దంటుంది,
జీవనపోరాటంలో దారులు దూరమైనా
అదృశ్యహస్తాలతో దీవిస్తూనే ఉంటుంది!
ఆకాశమంత విశాలం అమ్మ అంతరంగం !!
ఆకాశమంత సమున్నతం అమ్మ అనురాగం !!!

– కిరణ్‌ప్రభ



ముగ్గలా ఒదిగిన మౌనమంటే
నాకిష్టం -
ఎందుకంటే
నా ప్రేమకు నీ తొలి సమాధానమదే !
పెదవులు దాటని నీ నవ్వులకు
అభివందనం -
ఎందుకంటే
ఎగిసిపడే ఎదను నాకు తెలిపినవవే !
సడి చేయని నీ నడకలకు
సుస్వాగతం..
ఎందుకంటే
ఏకాంతంలో నిన్ను చేరువచేసినవవే !!

-కిరణ్‌ప్రభ



శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక



సాగర సైకత సీమల్లో
మనం కట్టిన పిచ్చుకగూళ్ళు కూలిపోయాయి,
మన పాదాలను ముద్రించిన కెరటాలు
అనంతగర్భంలో లీనమైపోయాయి,
మనపై వర్షించిన వెన్నెలచినుకులు
చీకటి పొరల్లో చిక్కుపడి చెదిరిపోయాయి,
మన రాగాల పరాగాలనద్దుకున్న గాలితెరలు
శిష్టశిలలను తాకి స్తబ్దమైపోయాయి –
ప్రకృతి ప్రతి అణువులో అదృశ్యంగా నీవు,
ప్రకృతి ఒడిలో ఏకాకిగా నేను..!!

– కిరణ్‌ప్రభ


ఆగస్ట్ 2013
శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
నిండుగ నవ్వే వెన్నెలఱేడునీ, మబ్బులచాటు చంద్రుణ్నీ,
కురిసే వెండివెలుగుల్నీ, కొమ్మలచాటు కిరణాలనీ
ఒక్కలాగే చూడగలిగితే-
చందమామలో కుందేలు చెప్పే కథలు వినిపిస్తాయి,
వెన్నెలగువ్వల గుసగుసలకి భాష్యాలు తెలుస్తాయి,
వెన్నెలధారల్లో భావాలు తడిసి పులకిస్తాయి,
వెన్నెలదారాలు మనసుమీటుతూ జలతారు తెరలల్లుతాయి!!
ఎదురైన ప్రతి అనుభవాన్నీ
అన్వయించుకుని, ఆమోదించగలిగితే-
వెన్నెల ఎప్పుడూ వెన్నెలలానే అగుపిస్తుంది,
మంచిగంధంలా చల్లదనాన్నే అందిస్తుంది..!!
- కిరణ్‌ప్రభ

సెప్టెంబర్ 2013

శ్రీ కౌముది

మీ ముంగిట్లో సాహితీ చంద్రిక



పగలంతా నాతో నడిచీ
నిద్దర్లోనూ పక్కనే నిలిచీ
నడిరాతిరెప్పుడో మాయమైపోయింది..!
చేదునిజాల్ని భరించీ
తీపికలలెన్నో అందించీ
ఒక్కరోజుకే పాతబడిపోయింది..!
తన నొంటరిగా వదిలేసి
ప్రపంచమంతా ముందుకి పరుగిడుతుంటే,
వెనుకడుగే తన విధిరాతని తెలిసీ,
జాలి చూపుల్తో దీనంగా తను చూస్తుంటుంది..!
ఎంతోమందికి, తను
కాలం సెలయేట్లో కొట్టుకుపోయే గులకరాయి
నాకైతే మాత్రం, తను
మనసు పొరల్ని అంటుకున్న సూదంటురాయి..!
ఆలోచనల్లోకి తప్ప కనుల ముందుకి రాలేని తను,
చరిత్రపుటలు తప్ప నేటి వెలుగులు చూడలేని తను,
స్మృతిసీమల్ని తప్ప వర్తమానాన్ని స్పృశించలేని తను.
ఆ 'నిన్న' -
నా జ్ఞాపకాల పొత్తిళ్ళలో పసిపాప,
అలసిపోయే ఒత్తిళ్ళలో వెన్నెలరేఖ..!!

-కిరణ్‌ప్రభ


అక్టోబర్ 2013
శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
ఉన్నట్టుండి.. మనసు.. -
ఊరి చివర పంటపొలాల్లోకి పరుగిడుతుంది,
కాలువగట్టు మీద, కొబ్బరాకుల నీడలో వాలుతుంది,
బల్లకట్టుతో జతకట్టే నీటి అలలపై సేదదీరుతుంది,
లంకల్లో విరగ్గాసిన సీమచింతకాయలకై ఉరకలు వేస్తుంది,
ఇసుకలో పాతేసిన దోసకాయలకై ఆరాటపడుతుంది,
సంక్రాంతి సంతలోని కోడిపందాలు గుర్తొచ్చి బాధతో మెలితిరుగుతుంది,
ఉగాది రోజు కోసిన వేపపువ్వు చేదు కోసం బెంగపడుతుంది,
దీపావళికి విరజిమ్మిన పూలపొట్లాల మెరుపుల్లో కేరింతలు కొడుతుంది..!
నాకూ మా ఊరికీ మధ్య ఖండాంతరాల దూరం..!
నా మనసుకీ మా ఊరి జ్ఞాపకాలకీ నిరంతర సాన్నిహిత్యం..!!
-కిరణ్ ప్రభ


నవంబర్ 2013
శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
కాగితం పడవలు మునిగిపోతేనేం,
వానచినుకులు తడిపేస్తేనేం,
తూనీగలు ఎగిరిపోతేనేం..
అన్నింటినీ ఆటబొమ్మలనుకుండే -
పసివయసులో కేరింతల తుళ్ళింతలు!
లేతమనసుల్లో పరవశాల పరవళ్ళు!!
మంచుతెరలు కరిగిపోతేనేం,
గడ్డిపూలు రాలిపోతేనేం,
కీచురాళ్ళు కనబడకుండేనేం..
అల్పమనిపించే వాటిల్లో అందాలు చూడగలిగితే -
పరిసరాలన్నీ పరిమళభరితాలు!
కదిలే క్షణాలన్నీ సుధామధురాలు!!
-కిరణ్‌ప్రభ


డిసెంబర్ 2013
శ్రీ కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
జడివానలా తడిపేసి పోతావ్
మట్టి పరిమళాల జ్ఞాపకాలు మిగుల్తాయ్ !
సుడిగాలిలా చుట్టేసి పోతావ్
యుద్ధం తర్వాత నిశ్శబ్దం తోడౌతుంది!!
ప్రతి నిష్క్రమణా ఓ కొత్త అధ్యాయానికి ఆవిష్కరణ కాగలిగితే,
వీడ్కోలూ భారం కాదు, ఎడబాటూ దూరం కాదు..!!
-కిరణ్‌ప్రభ

జనవరి 2014

శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక

హిమసమూహాల శీతల పరిష్వంగంలో ఘనీభవించిన రాత్రి
చలిమంటల వేడిమికి
కరిగి వెలుతురవుతున్న క్షణాల్లో -
చీకటి దుప్పటి కప్పుకుని నిదరోయిన ధాత్రి
వేకువ గుమ్మంలో
ఒళ్ళు విరుచుకుంటున్న వేళల్లో -
జడత్వం నుంచి చైతన్యంలోకి
సుషుప్తి నుంచి మెలకువలోకి
ప్రకృతి అడుగులు సాగుతున్న సమయంలో -
ఆహ్వానిద్దాం ..
మనసు ముంగిట్లో
ఆశల రంగవల్లులు దిద్ది స్వాగతిద్దాం ..
నూతన వత్సరాన్నీ, సంక్రాంతి కాంతినీ
మరో ఉషోదయాన్నీ..!!



ఫిబ్రవరి 2014

శ్రీ

# కౌముది

మీ ముంగిట్లో సాహితీ చంద్రిక



శతాబ్దాల నిశ్శబ్దాన్ని తవ్వుతుంటే
వినిపించింది ఓ అనురాగ మోహనరాగం,
ఏకాంతపుటెడారిలో తిరుగుతుంటే
కనిపించింది ఓ వాత్సల్యపు ఒయాసిస్ తీరం,
చేదు ఘటనల సముద్రాన్ని ఈదుతుంటే
దొరికింది ఓ చిరునవ్వుల పగడాలద్వీపం,
చికాకుల కీకారణ్యంలో వెదుకుతుంటే
పిలిచింది ఓ ఆత్మీయతా కుసుమకుటీరం!
ఎక్కడికీ పయనం అని ప్రశ్నించుకున్నప్పుడు,
గమ్యం నేనని బదులిచ్చింది -
తోడై నడిపే నీ స్నేహం !
అర్థం నేనని ఎదుట నిలిచింది -
నీడై నడిచే నీ సాన్నిహిత్యం!!

- కిరణ్‌ప్రభ

శ్రీ
# కౌముది

మీ ముంగిట్లో సాహితీ చంద్రి

మార్చి 2014





నవ్వు.. అల్లాడీన్ అద్భుతదీపం,
అందనంత ఆకాశాన్ని సైతం
పాదాలకింద తివాచీగా పరిచేస్తుంది..!
నవ్వు.. చిత్రమైన మంత్రదండం,
దిగుళ్ళ మొదళ్ళను మాయంచేసి
ఆశల చివుళ్ళకు ఊపిరులిస్తుంది..!
నవ్వు.. ఎన్నో తరగని సూర్యబింబం,
చైతన్యానికి కేంద్రబిందువై,
పక్కవారిని పొద్దుతిరుగుడు పువ్వులుగా మారుస్తుంది..!
నవ్వు.. జెండాపై కపిరాజు,
అడుగులైనా పడని ఎగుడుదిగుడు దారుల్లోనూ
పూలరథాన్ని అలవోకగా పరిగెత్తిస్తుంది..!

- కిరణ్‌ప్రభ

శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
ఏప్రిల్ 2014



అదే సూర్యోదయం..
ప్రతిరోజూ సరికొత్త చైతన్యగీతాన్ని వినిపిస్తుంది!
అదే చంద్రబింబం..
ప్రతినెలా సరికొత్త వెన్నెలచిత్రాన్ని చూపిస్తుంది!
అదే మధుమాసం..
ప్రతిసంవత్సరం సరికొత్త ఆశలపందిళ్ళు వేస్తుంది!
అదే జీవితం..
ప్రతిసంఘటనా సరికొత్త పాఠాలు నేర్పుతుంది..!!

– కిరణ్ప్రభ

శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక

మే 2014



స్వచ్ఛమైన బాల్యంలో -
లాలించే అమ్మకోసం
ఆడుకునే బొమ్మకోసం
తోడొచ్చే తమ్ముడికోసం
కొంత నిరీక్షణ.. మరికొంత అన్వేషణ!

దాగుడు మూతల యౌవనంలో -
కలలు నిజమయ్యే క్షణాలకోసం
స్వగతాల్ని సరిగమలుగా మార్చే స్నేహాలకోసం
పరిచయాలు ప్రబంధాలయ్యే అనుభవాలకోసం
కొంత నిరీక్షణ.. మరికొంత అన్వేషణ!!

చీకటి ముసిరే మలిసంజెలో -
ఓ చిరు పలకరింపుకోసం
కుశలమడిగే ఆత్మీయతాస్వరంకోసం
నిన్ను నిన్నుగా గుర్తించే మనసుకోసం
కొంత నిరీక్షణ.. మరికొంత అన్వేషణ!!!

- కిరణ్‌ప్రభ

జూన్ 2014

శ్రీ

# కౌముది

మీ ముంగిట్లో సాహితీ చంద్రిక



చూపుల బాణాలు ఎక్కుపెట్టి
మనసుపై దాడి చేద్దామంటే
నవ్వుల కవచంతో నన్నడ్డుకుంటావ్ -
నల్లమబ్బుల కోపంతో వర్షించి
నిన్ను ముంచేద్దామంటే
మయూరమై ఆడి నన్ను కట్టేస్తావ్ -
చీకటి భూతాన్ని చూపించి
భయం గుప్పిట్లో నిన్ను పట్టేద్దామంటే
వెలుగు శిఖరాలపై నిల్చుని పలకరిస్తావ్ -
లోకానికి నిన్ను చూపిద్దామంటే
నాలో ఒదిగి లీనమైపోతుంటావ్..!!!

-కిరణ్‌ప్రభ


జూలై 2014
శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
కావాలనుకున్నప్పుడు కలలు రావు,
వచ్చిన కలలు మనసుకి చేరువ కాలేవు,
మళ్ళీ వస్తే బావుండుననిపించే కలలు
ఒంటరి హృదయంలో ఎప్పుడో ఉదయిస్తాయ్,
'ఇది నిజమా?' అని కళ్ళు నులుముకునే వరికి -
కరిగిపోయిన మిథ్యాబింబాలు..
మిగిలిపోయిన స్వప్నసౌరభాలు !!
-కిరణ్‌ప్రభ

శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక



మనసు చుట్టూ అల్లుకున్న మరోలోకంలో
నీ జ్ఞాపకాల బంగళాకి కాపలా కాస్తున్నా,
ఈ ప్రాంగణంలో నీ చెలిమి సవ్వడి కోసం
తలవాకిటనే నిలబడి నిరీక్షిస్తున్నా..!!

\- కిరణ్‌ప్రభ

సెప్టెంబర్ 2014

శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక

సప్తస్వరాల వర్తమానం
సాగినంతకాలం రాగరంజితమే!
అపస్వరం పలికినప్పుడు
గమనించగల నేర్పు
స్వరరచనలో అంశమైతే -
శ్రుతిస్థానం తప్పినప్పుడు
సవరించుకునే ఒడుపు
రాగప్రస్థానంలో భాగమైతే -
జీవితాన్ని పాటలపందిరిగా మలచుకోవచ్చు!
ఒంటరిగీతాన్ని బృందగానంగా మార్చుకోవచ్చు!!

- కిరణ్‌ప్రభ



శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
అక్టోబర్ 2014



కొందర్ని చూస్తేనే
ఎదలో కోటి మెరుపులు మెరుస్తాయి,
ఆ మెరుపు వెలుగులు కలకాలం నిలుస్తాయి!
కొందర్ని చూస్తేనే
గుండె వేగం పెరుగుతుంది,
వేగం హెచ్చిన జీవితం పరవళ్ళు తొక్కుతుంది!
కొందర్ని చూస్తేనే
ఆలోచనలకు అర్థం ఏర్పడుతుంది,
అర్థవంతమైన భావాలకు ఆలంబన దొరుకుతుంది!
కొందర్ని చూస్తేనే
చేజారిన స్వర్గం చేరువైనట్లనిపిస్తుంది,
చేరువైన పరిచయం శాశ్వతం కావాలనిపిస్తుంది!
ఒక్కోసారి.. ఆ కొందరూ ఒక్కరే అవుతారు,
ఆ ఒక్కరే బ్రతుకంతా తోడుంటారు..!!

- కిరణ్ ప్రభ


నవంబర్ 2014
శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
ఏరూ.. ఊరూ.. కొండా.. కోనా.. నింగీ.. నేలా
ప్రకృతిలోని ప్రతి అణువూ
వెలుగు వెల్లువలో అభిషిక్తమౌతున్న వేళ
వెన్నెల ధారల్ని ఎంత ఆస్వాదించినా
తనివి తీరడంలేదు..
అందుకే -
ఒక్కో కిరణాన్నీ ఒక్కో చరణంగా మార్చి
మమతలకావ్యాలు రచిస్తున్నా..!
వెన్నెలపూల పరిమళాలతో
ప్రతి అక్షరాన్నీ అలంకరిస్తున్నా..!!
- కిరణ్ ప్రభ

శ్రీ
# కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక

డిసెంబర్ 2014



అలవోకగా అగుపించిన
ఏదో దృశ్యం
సమాధిలోని జ్ఞాపకాలని తవ్వుతుంది!
హఠాత్తుగా ఆవరించిన
ఏదో ఆలోచన
ఆనాటి అగాధాల్లోకి మనసుని విసిరేస్తుంది!
కాలచక్రం కదిలించిన
ఏదో అనుభూతి -
అంతరాంతరాల్ని అల్లకల్లోలం చేస్తుంది!
గతంలోకి చూసే అలవాటు
వర్తమానం మానలేనప్పుడు,
వర్తమానాన్ని కుదిపే శక్తి
గతానికి ఉన్నప్పుడు,
గతం మృతప్రాయమంటే నమ్మలేం..
మనసుని వెలిగించే శక్తి ఉన్నంతకాలం
గతం అమృతమే!!

\- కిరణ్‌ప్రభ

శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక

జన్మదిన ప్రత్యేక సంచిక

జనవరి 2015



భావాలు పాతవే ఐనప్పుడు
పదాల జిలుగువెలుగులెన్ని అద్దినా
ఎక్కడో చదివిన కవితే అనిపిస్తుంది!
భావాలు సరికొత్తవైనప్పుడు
పరిచయంలేని పదాలెన్నో పరిగెత్తుకొస్తాయి
సహజసౌరభాలతో కొత్తకవిత గుబాళిస్తుంది!!
ఆలోచనలు పరిధుల్ని దాటలేనప్పుడు
నలిగినదారిలో ఎంత నడిచినా
పదిమందీ చూసిన దృశ్యమే మళ్ళీ కనిపిస్తుంది!
ఆలోచనలు నవనవోన్మేషమైనప్పుడు
కళ్ళముందు కొత్తబాటలు పరుచుకుంటాయి
కొత్తబంగారులోకాలకు ద్వారాలు తెరుచుకుంటాయి!!

- కిరణ్‌ప్రభ

# ఫిబ్రవరి 2015

శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక



పొదివి పట్టుకున్న బాల్యం
తూనీగలాగ ఎగిరిపోయినప్పుడు
సీతాకోకచిలుకలా వాలిన యౌవనాన్ని ప్రేమించు..!
రంగులు చిమ్మిన యౌవనం
కారుమబ్బుల ఆకాశంలా వెలుతురు తగ్గినప్పుడు
నిన్ను నీకు గుర్తు చేసిన పెద్దరికాన్ని ప్రేమించు..!
ఎందరికో దారి చూపిన పెద్దరికం
పొద్దువాలిన సూర్యుడిలా జారుతున్నపుడు
సాయంకాలం నీరెండలా కరుగుతున్న వృద్ధాప్యాన్ని ప్రేమించు..!
వెన్నెలున్నంతకాలం జాబిలినీ
చీకటి చిక్కబడినప్పుడు చుక్కల్నీ.. ప్రేమించు!
ఎదురైన ప్రతి అనుభవాన్నీ
ఎదురు దెబ్బ తగిలినప్పుడు తీయటి బాధనీ.. ప్రేమించు!
స్నేహం వెలిగినప్పుడు అనుభూతుల్నీ
ఏకాంతం నేస్తమైనప్పుడు, కమ్ముకునే జ్ఞాపకాల్నీ.. ప్రేమించు!
బ్రతకడాన్ని ప్రేమించు,
బ్రతుకుబాటని ప్రేమించు..!

– కిరణ్‌ప్రభ

శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
మార్చి 2015

ఆనందం ఆకాశపుటంచుల్ని తాకినప్పుడు
కాలం జవనాశ్వమై పరుగిడుతుంది,
ఆశించింది అందుకోలేనప్పుడు
కాలం భారంగా అడుగులు వేస్తుంది,
నిదురించిన జ్ఞాపకాలు ఎదలోతుల్లో కదిలినప్పుడు
కాలం వెనక్కి తిరుగుతుంది,
అరుదైన అనుభవం కౌగిలించినప్పుడు
కాలం స్తంభించిపోతుంది -
మనిషిని నడిపించేవి భావోద్వేగాలైనప్పుడు
భావోద్వేగాలు కాలం వేగానికి కొలమానమైనప్పుడు
కాలం వేగానికి కళ్ళెం వెయ్యొచ్చు!
కాలాన్ని నమ్మకమైన నేస్తంగా మలచుకోవచ్చు!!

\- కిరణ్‌ప్రభ



శ్రీ కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక

ఏప్రిల్ 2015






లక్ష్యసాధనలో
కోరుకున్న తీరాలు, చేరుకున్న శిఖరాలు
మాత్రమే కాదు -
ఆ ప్రయాణంలో
ప్రతి అడుగూ, ప్రతి మజిలీ
ఆత్మీయమైనప్పుడు
ఏ దారైనా అవరోధం కాదు!
ఎంత దూరమైనా అలసటే రాదు.!!

– కిరణ్‌ప్రభ

శ్రీ

# కౌముది

మీ ముంగిట్లో సాహితీ చంద్రిక

మే 2015

పగలంతా పయనించిన పడవ
మలిజాముకి ఏదో తీరం చేరాలి,
ఇంకో ప్రయాణానికి సిద్ధమవడానికి !
సూరీడుతో పోటీపడిన శ్రమజీవితం
సాయంకాలం గూటికి తిరిగి రావాలి,
నిశాదేవి లాలనలో సేదదీరడానికి !
వెలుగునుండి చీకట్లోకి నడవడం
అది ప్రకృతిభ్రమణంలో ఒకభాగం,
మరో ఉదయానికి సత్వమివ్వడానికి !
పురోగమనంలో వెనకడుగు
ఒక్కోసారి తప్పనిసరి,
సమీక్షించుకోడానికి, సమీకరించుకోడానికి, సమాయత్తమవడానికి...!!!



శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక

జూన్ 2015

మౌన సంభాషణనీ, నిశ్శబ్ద సంగీతాన్నీ
వినగలిగితే -
ఏకాంతపు స్నేహాన్నీ, నిస్తబ్దతలో చైతన్యాన్నీ
గ్రహించగలిగితే -
తమస్సులోని తేజస్సునీ, శూన్యంలోని పరిపూర్ణతనీ
చూడగలిగితే -
అంతఃసౌందర్యం అర్థమౌతుంది..!
జీవితసారం బోధపడుతుంది..!!

- కిరణ్‌ప్రభ




శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
జూలై 2015
అరమరికలు లేని సంభాషణ
పైరగాలిలాంటిది -
తాకినప్పుడే కాదు, గుర్తొచ్చినప్పుడు కూడా
మనసంతా ఆహ్లాదమౌతుంది!
తెరలు, పొరలు లేని స్నేహం
అమ్మఊరులాంటిది -
ఉన్నప్పుడే కాదు, దూరమైనప్పుడు కూడా
మనలోనే, మనతోనే ఉంటుంది!!
- కిరణ్‌ప్రభ


ఆగస్ట్ 2015
104వ సంచిక
శ్రీ కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
వెచ్చదనమిచ్చే ఆలోచనలు
వెలుగువాకిళ్ళకి దారులు తీస్తాయి,
అగ్నిజ్వాలల్లాంటి ఆలోచనలు
దహనానికి హేతువౌతాయి!
ఆలోచనలు వ్యక్తిత్వానికి ఆలంబనం
వ్యక్తిత్వం వికాసానికి మూలస్తంభం..!
సవ్యమైన ఆలోచనలు కుసుమించనీ
మంచిదనం పరిమళాలు గుబాళించనీ..!!
- కిరణ్‌ప్రభ

శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక

సెప్టెంబర్ 2015

105వ
సంచిక



సందేహాల సంకెళ్ళతో గిరిగీసుకుని
పంజరంలో పక్షులమైనప్పుడు -
కటకటాల కళ్ళజోడులోంచి లోకాన్ని చూస్తాం.!
కిటికీలోంచి కనిపించిందే సమస్తమనుకుంటాం.!!
బంధనాలు తెంచుకుని, చైతన్యం నింపుకుని
రెక్కలు సాచినప్పుడు -
విశాలవిశ్వం ఆహ్వానిస్తుంది.!
వినీలాకాశం అందివస్తుంది.!!

\- కిరణ్ ప్రభ

శ్రీ కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
అక్టోబర్ 2015
106వ సంచిక



వెలుగుబాటలో విహరించే వేళల్లో,
వెన్నంటి వస్తున్న నీడల్ని నిర్లక్ష్యం చేయకు..!
రంగులజెండాలెగరేసే క్షణాల్లో,
పునాదిరాళ్ళ చిరునామా మరిచిపోకు..!!
విజయశిఖరాల మీద నిలుచున్న రోజుల్లో,
నడిచొచ్చిన దారుల ఆనవాళ్ళు చెరగనీకు..!!!

\- కిరణ్ ప్రభ


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
నవంబర్ 2015
107వ సంచిక
మనుషుల్నీ, మనసుల్నీ అర్థం చేసుకునే క్రమంలో
అమ్మ చెప్పిన పొదుపుకథలు జ్ఞప్తికొస్తాయి,
అల్పమనుకున్నవే అమూల్యమైనప్పుడు
అమ్మ చెప్పిన సామెతల విలువ తెలుస్తుంది,
అనుభవాల్ని అన్వయించుకునేప్పుడు,
అమ్మ చెప్పిన చందమామ కథలు గుర్తొస్తాయి -
కమ్ముకున్న కారుమబ్బుల్లోని
మెరుపుతీగని చూసినప్పుడు,
తీరంకోసమైన అన్వేషణలో
దీపస్తంభం కనిపించినప్పుడు.
అమ్మ మాటల్లోని అమృతత్వం అద్భుతమనిపిస్తుంది..!!
- కిరణ్‌ప్రభ


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
108వ
సంచిక
డిసెంబర్ 2015
కల్మషంలేని అమాయకత్వం
ఆనందాన్నిస్తుంది,
నిజంగా ఏమీ తెలీనితనం
ఎంతో ధైర్యాన్నిస్తుంది..!
సముద్రపు హోరు పక్కనే ఉన్నా
పట్టించుకోవాలనిపించదు ,
ఆటుపోట్లకి అర్థం తెలీదు కనుకే
'అదంతేలే' అనిపిస్తుంది..!
జీవనసంద్రం తీరాన
పిచ్చుకగూళ్ళు కట్టే పసితనం,
సాగినంతకాలం అది
సప్తవర్ణాల ఇంద్రచాపం ..!!
- కిరణ్‌ప్రభ